# గర్వభంగం

బండి దిగి, "అన్నయ్యా" అంటూ గుమ్మంలో లక్ష్మి అడుగు పెట్టిందో లేదో, "ఎవరూ?" అంటూ లోపలనుంచీ సుజాత కేక వేసింది. అప్పుడే దుమ్ము, గాలి ఎక్కువగా వీచినందువల్ల కాబోలు, ఒకరి గొంతు మరొకరికి వినిపించలేదు. తలుపులు గట్టిగా తట్టి, మరొకసారి గొంతెత్తి, దీర్ఘంగా, "అన్నయ్యా" అన్న తరువాత గాని సుజాత వచ్చి తలుపులు తీయలేదు. సుజాత ఆశ్చర్యాన్ని ప్రకటిస్తూ, "నీవా? ఎప్పుడొచ్చావ్?" అని ప్రశ్నించింది. ఏకవచన ప్రయోగం, పేరు పెట్టి పిలవకుండా, కొట్టొచ్చినట్టు మాటాడిన సుజాత ప్రవర్తన కొంత అయోమయాన్ని కలిగించింది లక్ష్మికి. అయినా ఇది పట్నవాసం - ఇక్కడ ఇంతే నేమోనని శంకించి, "ఇప్పుడే వదినా, రావడం. అన్నయ్యేడీ?" అని తన మామూలు ధోరణిలో ప్రసంగించింది లక్ష్మి - ఉత్త పల్లెటూరి మనిషి కనుక. "వారు లేరు. ఆఫీసుకు వెళ్లారు" అని ముక్తసరిగా జవాబు చెప్పి లోనికి వెళ్ళింది సుజాత.

లక్ష్మి కొద్దిసేపు నిలబడి, ప్రక్కనున్న కుర్చీలో కూర్చుంది. తమ్ముడు సామాను సర్దుతున్నాడు. లోనికి వెళ్ళిన సుజాత తిరిగీ హాల్లోనికి రాలేదు ఏదో కొత్తవారింటికి వచ్చినట్టయింది లక్ష్మికి. తమ్ముడు రంగడు ధైర్యంచేసి, లోనికి వెళ్ళి చెంబుతో నీళ్లు తెచ్చాడు. బయట వరండాలో కాళ్లూ, మొహం కడుక్కుందామె. ఆ తరువాత ఆమె తటపటాయిస్తూ, చుట్టూ గోడలవైపూ, కిటికీలవైపూ, కర్టెన్లవైపూ, ఫొటోలవైపూ చూసుకుంటూ, అడుగులో అడుగు మెల్లగా వేసుకుంటూ లోనికి వెళ్లింది. పడకగదిలో పట్టెమంచంమీద పండుకుని కాళ్లు ఆడించుకుంటూ, నిద్రపోతున్నట్లు నటిస్తున్న సుజాతను చూసింది. బహుశా పట్నవాసం అలవాటేమో ఇది అని, అనుకుని, మెల్లిగా వంటగదివైపు నడిచింది. పొయ్యిలో పిల్లి పండుకుని హాయిగా నిద్రపోతూంది పాత్రలు ఎక్కడివక్కడే అపరిశుభ్రంగా పడిఉన్నాయ్. లక్ష్మికి గుండెలు వేగంగా కొట్టుకోసాగాయి. ఆమె తిరిగీ హాలోకి పరుగెత్తుకుంటూ వచ్చింది. వెంట తెచ్చిన పళ్లు తిని, నీళ్లు త్రాగి, హాల్లోనే చుట్టూరా పరికిస్తూ కూర్చుని, తమ్మునితో కాలక్షేపం చేసిందామె.

"ఎప్పుడొచ్చావ్ చెల్లాయ్? ఏమిటి విశేషాలు? నాన్న బాగున్నాడా?" అంటూ అయిదుగంటలప్పుడు రామారావు గుమ్మంలో అడుగు పెట్టిన తరువాతగాని లక్ష్మికి ఆ ఇల్లు తన అన్నగారి దనిపించలేదు. కుశల ప్రశ్నలయిన తరువాత "భోంచేశావేమే?" అనడిగాడు రామారావు. "ఆఁ...భోంచేశా నన్నయ్యా. సుజాత వదిన చాల మంచిది. ఇక్కడే భోంచేశాను" అని పూర్తిగా బొంకిందామె.

* * *

చెల్లెలు వచ్చిందన్న సంతోషంకొద్దీ ఆవేళ సినిమా ప్రోగ్రాం వేశాడు రామారావు.

## హెచ్. ప్రకాశం

కొత్తపిక్చరు రావడం ఆరోజు మరీవిశేషం. కాని, ప్రతిసారీ కొత్త పిక్చరు వచ్చిన మొదటిరోజే వెళ్లి చూడాలనే పట్టుదల ఉన్న సుజాత ఈసారి ఆసక్తి చూపలేదు, సరికదా, పిక్చరు బాగాలేదనో, తనకు తల నొప్పుతూందనో, ఏవో అడ్డుసాకులు చెప్ప సాగింది ఆమెనుపిక్చరుకువెళ్లేందుకుఒప్పించే సరికి 'తల ప్రాణం తోకకు వచ్చి' నట్టయింది రామారావుకు కొత్త ఫాషను గాజులూ, రిబ్బన్లూ వగైరా కొని ఇచ్చాడు తన చెల్లెలికి. తమ్మునికి కొత్త బటల్ని కొన్నాడు.

ఇదంతా కోపాన్ని రగుల్కొలిపి. ఉద్రిక్తురాల్ని చేసింది సుజాతను. పళ్లు పటపట కొరికి, తల్లోని ఘుమఘుమ సువాసన నిస్తూన్న మొగలి పూలను విసిరి బయట పారేసింది సినిమాలో. ఇది ఒక్క లక్ష్మి తప్ప మరెవరూ చూడలేదు. మొగుడు ఉన్నప్పుడు ఏదో ముక్తసరిగా మాటాడ్డం తప్ప, విశేషించి లక్ష్మితో ఎక్కువ మాటాడనే లేదు సుజాత. ఒకటి, రెండుసార్లు తనే పలుకరించి చూసింది లక్ష్మి. కాని, ఏదో ఒక సాకు పెట్టి తప్పించుకుని, మాటాడ్డం మానేసింది సుజాత.

సినిమా చూచి, వచ్చినతరువాత భోంచేసి చెయ్యి కడుక్కునేందుకని వెడుతూండగా లక్ష్మి కాలు పొరబాటున నీళ్ళు త్రాగే గాజు కప్పుకు తగిలి, ముక్కలయింది. "పల్లెటూరి మొరటు వాళ్లకేం తెలుసు, నాజూకు పనులు?" అని సుజాత దెప్పి పొడిచింది లక్ష్మిని. లక్ష్మి ఏమీ సమాధానం చెప్పలేదు- మనసు నొచ్చుకుంది. "సుజా, చాల్లే, ఊరుకో" అని రామారావు అడ్డుపడడంతో ఆమె ఊరుకుంది.

తనువచ్చి అన్నగారింటఉండడం సుజాత కిష్టం లేదని గ్రహించడానికి ఎక్కువ కాలం పట్టలేదు లక్ష్మికి - పల్లెటూరి మనిషయినా. మూడోరోజే స్వగ్రామానికి బయలు దేరింది. "అదేమిటి చెల్లాయ్? వచ్చిన మూడోరోజే వెడతానంటున్నావ్? వీల్లేదు" అని రామారావు అడ్డుతగిలాడు. "నాకేం అన్నయ్యా, ఇక్కడ సుఖంగా ఉంటున్నా, వదిన చాల మంచిది. కాని, అక్కడ నాన్నను సరిగా చూసేవాళ్ళు లేరు. ఒక్క అమ్మ ఎంతకని చూస్తుంది? కావలిస్తే రంగడు ఇక్కడే ఉంటాడు" అని లక్ష్మి అన్నమాటలు విని సుజాత చాలా ఆశ్చర్యపోయింది. కాని, మొరటు మనిషికి తెలివితేట లెక్కడివని తనకు తాను సర్దుకుంది. రంగడు ససేమిరా ఒక్క క్షణం కూడా ఆ ఇంట ఉండ నన్నాడు.


* * *

ఎవరి అవసరమూ లేకుండా రోజులు జరిగిపోవడం అసంభవం. ఒక రోజు మధ్యాహ్నం సుజాత నిలుచున్నదల్లా మూర్ఛ వచ్చి కిందపడి పోయింది అప్పటి నుంచీ ఆమెకు కీళ్లనొప్పులు ఆరంభమైనాయి ఎంతమంది డాక్టర్లకు చూపించినా ఆ నొప్పులు తగ్గలేదు. ఎంతో డబ్బు ఖర్చు పెట్టాడు రామరావు. కాని, లాభం లేక పోయింది. పెద్దపెద్ద హాస్పిటల్సులో నెలల తరబడి భార్యకు ట్రీట్ మెంట్ ఇప్పించాడు. ప్రయోజనం శూన్యం కాగా, నొప్పులు ఎక్కువ కాసాగాయి. రామారావుకు దిక్కు తోచలేదు. ఎందరెందరినో సంప్రదించాడు. చివరకు నాటువైద్యులు - ప్రవీణత పొందిన వారి వల్ల వ్యాధి నయంకావచ్చని ఒక పెద్ద మనిషి అతనికి సలహా ఇచ్చాడు.

పదేళ్ల తరువాత స్వగ్రామంలో భార్యా సమేతంగా అడుగుపెట్టాడు రామరావు. ఆ ఊరిలో అతని కేవిధమైన మార్పూ కను

# చూడండి మెక్లీన్సు దంతాల్నిఎంత చక్కగా శుభ్రపరుస్తుంది!

పరిష్కరించడానికి సాధ్యంకాని చాలకఠిన సమస్యను ఈ మూడు టీ కప్పులు విరూపిస్తున్నవి. అవే పళ్లు అనుకోండి. వాని ముందుభాగాల్ని శుభ్రం చేయవచ్చు. వెనుక భాగాల్ని శుభ్రపరచవచ్చుకాని. ఆ పళ్ల మధ్యనున్న సందుల మాటేమిటి? అవి మామూలుపద్ధతిలో తోమటానికి అందేవి కావు. అత్యంత అపాయకరమైన విష క్రిములు అక్కడే దాగివుంటాయి. పళ్ల అందాన్ని చెక్కు చెదరకుండా కాపాడుకో దలచిన వారంతా, ఎప్పటికీ ప్రమాద కరమే అయిన 'లైపాయిడ్స్'ను గురించి తప్పక చదివి తెలిసికోవాలి.



మెక్లీన్సు, మామూలుపద్ధతిని తోముటలో అందని అపాయకరమైన చోట్లను సూటిగా చొరబడి శుభ్రపరచును.

## దంతక్షయాన్ని అరికట్టుటకు అత్యంత ప్రధానమైనది అదే

మీ పళ్లమీద ఏర్పడిన జారుపొరలో కొన్ని కొవ్వు పదార్థములున్నవి. దీనినే 'లైపాయిడ్స్' అని దంత వైద్యులు నిరూపించి యున్నారు. దీనిని ఎంతబాగా తోమినా పోవు. ఆ పొరలోపలా వెనకా ఆమ్లాలు తమ భయంకరమైన పనిని సాగిస్తూనే వుంటాయి. అవి మీ పళ్ల మెరుగును తినివేస్తూనే వుంటాయి. ఆ దంతక్షయను అరికట్టడానికి తొలిమెట్టు ఈ 'లైపాయిడ్స్'ను క్రమం తప్పకుండా తొలగిస్తూనే వుండడం.

'లైపాయిడ్స్'ని నిశ్శేషంగా తొలిగించ టానికి ఉన్న ఒక్కటే మార్గం, వానిని కరిగించివేయడం. నోటనిండా నురగను కలిగించక బహు సున్నితముగాను, చాల సురక్షితంగా, అతి శీఘ్రంగా 'లైపాయిడ్స్'ను, సూటిగా సాధించే గుణమును మెక్లీన్స్ కలిగియున్నది. అదే దంత క్షయాన్ని అరికట్టుటకు అత్యంత ప్రధానమైనది.

మెక్లీన్సును క్రమం తప్పక రోజుకు రెండు సార్లు ప్రతిరోజు వాడండి. మరి, జ్ఞాపకం వుంచుకొనండి. మెక్లీన్స్ ధావళ్యంగల దంతాలే ఆరోగ్యవంతమైన దంతాలు.




క్లోరోఫిల్ కలదిన్నీ లభిస్తుంది

MTY-41-TEL

ఇటీవలి ఫీలిం న్యూస్ మరియు సంగీతము గల మెక్లీన్స్ ఫల్మ్ రిమ్ ఝిమ్ ప్రోగ్రామును రేడియో సిలోన్ 41 మీటర్లమీద ప్రతిసోమవారమున్ను రాత్రి 8½ గంటలనుంచి 9 గంటలవరకు వినుడు.


# గర్వభంగం

పించలేదు. మునుపటిలాగే ఎవరి వృత్తుల్ని వారు నిర్వహిస్తున్నారు. కొద్దిగా ఇళ్లు పెరిగాయి. మనుష్యుల్లో వారి ప్రవర్తనల్లో, నిత్యజీవితాలలో - ఏది చూసినా ఎప్పటిలాగే ఉంది. రామారావుకు చాలా ఆశ్చర్యం వేసింది. కాదూమరి? క్షణక్షణానికీ మారిపోతూన్న ప్రపంచ పరిస్థితులు (పేపర్లలో!) పల్లెల్ని ఆ గ్రామ జీవితాన్ని కించిత్తు గూడ మార్చలేదు. ఎంత విచిత్రం!

తను పటణానికి వెళ్లి, జీవితం మార్చుకుని వచ్చాడే గాని, పల్లెటూరయిన తన స్వగ్రామం ఎలా మారుతుంది? ఈ విషయం తెలుసుకుని సిగ్గుతో తలవంచుకున్నాడు రామారావు.

* * *

సుజాతకు 'మొరటువాళ్ళు' కాపుర మున్న పల్లెటూరికి రావటం చాలా అవమాన కరంగా తోచింది. "ఛీ, ఇదేం కొంప, పేడకంపూ, ఈగలమోత ఇక్కడెలా ఉండ గలనూ?" అని అసహ్యించుకుందామె. కాని, ఏం చేయగలదు? పరిస్థితులకు తల వొగ్గక తప్పలేదామె. తానిప్పుడు లక్ష్మి చేతుల్లో కీలుబొమ్మ. ఏం చేసి, తనను అవ మానపరుస్తుందోనని ఒళ్ళంతా భయంతో కంపింప సాగిందామెకు.

కాని, ఆమె అనుకున్నదానికి భిన్నంగా, విరుద్ధంగా జరిగింది. లక్ష్మి ఎంతో ఆప్యాయంగా, ఆదరంగా గౌర వించి, సుజాతకు కావలసిన పరిచర్యలన్నిం టినీ ఆమే స్వయంగా చేసింది. గుమ్మంలో అడుగుపెట్టినప్పటినుంచీ కంటికి రెప్పలా ఆమెను చూసుకుంటూ వచ్చింది. సుజాత తనను తానే నమ్మలేకపోయింది. ఏ హాస్పి టలులోనూ తను ఇంత సుఖంగా చికిత్స పొందలేదనిపించిందామెకు. ప్రత్యేకమైన గదిలో, చల్లని వేపచెట్టుగాలి వీస్తూంటే, చిక్కటి పాలు, వెన్న, జున్ను వగైరా సేవించి, నాటువైద్యంతో కీళ్ళనొప్పులన్నీ పోగొట్టుకుంది సుజాత, కొద్ది రోజులకే.

మూడు నెలల కాలం మూడు నిముషాల పాటు గడిచినట్టయింది సుజాతకు. ఆమెకు ఆలోచించిన కొద్దీ లక్ష్మి దేవతలా అగుపిం చింది. తను అహంభావంతో ఎంత అంధ కారంలో, అజ్ఞానంలో ఉన్నదీ తెలిసి రాసాగింది. తిరిగి వచ్చేరోజున. "వదినా, మేం మొరటువాళ్ళం, మాపరిచర్యలు మీకు తృప్తికరంగా లేవనుకుంటాను." అని లక్ష్మి అన్న మాటలు విని, లోలోపల కుమిలి పోయింది సుజాత. ★